నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

శుక్రవారం 10 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 10, 2023 | RANGAREDDY | పేజీలు : 12 PAGES


**'రేవంత్.. నువ్వు పైసలతో ప్రజలను కొనలేవ్..** సీఎం కేసీఆర్ పేదలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నారు.. ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారు' అని మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా కొడంగల్ పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ 55 ఏండ్లలో చేయలేని అభివృద్ధిని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ఐదేండ్లలో చేసి చూపించారన్నారు. నరేందర్‌రెడ్డిని మరోసారి గెలిపిస్తే ప్రమోషన్ ఇప్పించే బాధ్యత తీసుకుంటానని హామీనిచ్చారు. రేవంత్‌రెడ్డి ఓటుకు నోటుతో అడ్డంగా దొరికిపోయి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కొడంగల్ పరువు తీశాడన్నారు. కాంగ్రెస్ టికెట్లను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నాడని, ఆ డబ్బుతోనే నేడు కొడంగల్‌లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలను కొనడానికి ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పైసలు పంచితే తీసుకొని ఓటు మాత్రం బీఆర్ఎస్‌కే వేసి అభివృద్ధిని ఆశీర్వదించాలన్నారు. రెండేండ్లలో కొడంగల్‌కు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నుంచి సాగునీరందిస్తామన్నారు. కొడంగల్‌లో వంద ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో రెవెన్యూ డివిజన్‌తోపాటు మద్దూరును మున్సిపాలిటీగా చేస్తామని హామీనిచ్చారు. -కొడంగల్, నవంబర్ 9



రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

# పైసలతో ప్రజలను కొనలేవ్

## రేవంత్‌రెడ్డిని హెచ్చరించిన మంత్రి కేటీఆర్

- రెండేండ్లలో పాలమూరుతో సాగు నీరందిస్తాం..
- కొడంగల్‌లో 100 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్
- నియోజకవర్గంలో రెవెన్యూ డివిజన్.. మద్దూర్‌ను మున్సిపాలిటీగా చేస్తాం..
- కొడంగల్ రోడ్‌షోలో మంత్రి కేటీఆర్
- పాల్గొన్న మంత్రి మహేందర్‌రెడ్డి

సెంటర్ స్ప్రెడ్‌లో..

55 ఏండ్లలో కాంగ్రెస్ చేయలేని అభివృద్ధిని.. ఐదేండ్లలో నరేందర్‌రెడ్డి చేసి చూపించారు..

మళ్లీ గెలిపిస్తే.. ప్రమోషన్

కాంగ్రెస్ పైసలిస్తే తీసుకోండి.. కారుగుర్తుకు ఓటెయ్యండి



హాజరైన జనం

రేవంత్ వ్యాఖ్యలపై భగ్గుమన్న రాచకొండవాసులు

సెంటు భూమి కూడా ఇచ్చేదిలేదు.. మా పొలాల జోలికొస్తే తరిమికొడతాం

ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడిస్తామని శపథం

మరో ఉద్యమానికి సిద్ధమంటున్న రైతులు

11

# గిరిజన భూములపై రేటెంతరెడ్డి కన్ను

రాచకొండ భూములు మీ అయ్య జాగీరా..

అధికారంలోకి రాకముందే మాస్టర్ ప్లాన్

50 వేల ఎకరాల రైతుల భూములపై కాంగ్రెస్ గద్దల కన్ను

అధికారం ఇస్తే రంగారెడ్డి-నల్గొండ జిల్లాల సరిహద్దులోని రాచకొండ ప్రాంతంలో 50వేల ఎకరాలను కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ మాస్టర్‌ప్లాన్ వేసింది. ల్యాండ్‌పూలింగ్ తరహాలో భూములను సేకరించి.. ఆ భూములను వివిధ కంపెనీలకు విక్రయించేందుకు కుట్రలు పన్నుతున్నది. రాచకొండ భూములను అమ్మేసి ఆ డబ్బులతో ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు స్వయంగా ప్రకటించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆకారమే లేని అమరావతిని ఆదర్శంగా తీసుకుంటామన్న రేవంత్ వ్యాఖ్యలపై రాచకొండ వాసులు భగ్గుమంటున్నారు. సెంటు భూమి కూడా ఇచ్చేది లేదని, అవసరమైతే మరో ఉద్యమానికి సిద్ధమని రైతులు చెబున్నారు. తమ భూములపై కన్నేసిన కాంగ్రెస్‌ను ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిస్తామని శపథం చేశారు. - ఇబ్రహీంపట్నం, నవంబర్ 9



ఓటమి భయంతోనే

# కాంగ్రెస్ గూండాగిరి

**గెలువలేకనే కాంగ్రెస్ అడ్డదారులు తొక్కుతున్నది.** గురువారం నామినేషన్ పర్వంలో కాంగ్రెస్ వర్గీయులు బీఆర్ఎస్ కార్యకర్తలపై రాళ్లతో దాడులు చేయడం కలకలం రేపింది. అప్పటి వరకు ప్రశాంతంగా ఉన్న ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ తీరుతో రణరంగంగా మారింది. ఇందులో ఇరవై మందికి పైగా బీఆర్ఎస్ కార్యకర్తలు, పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డికి ప్రజల్లో వస్తున్న విశేష స్పందనను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి దాడులకు కుట్రలు చేస్తున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇది హేయమైన చర్యగా ప్రజలు ఖండిస్తున్నారు.
-రంగారెడ్డి, నవంబర్ 9(నమస్తే తెలంగాణ)

- ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ వర్గీయుల రాళ్ల దాడి
- గాయపడ్డ బీఆర్ఎస్ నేతలు, పోలీసులు
- కాంగ్రెస్‌పై వెల్లువెత్తుతున్న విమర్శలు

9



గాయపడిన బీఆర్ఎస్ నేత ఫొటోను చూపిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, గాయపడిన పోలీస్, దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ కార్యకర్త



దాడికి యత్నిస్తున్న కాంగ్రెస్ నేతలను అడ్డుకుంటున్న పోలీసులు